కర్నూలు | నంద్యాల
వార్త
3 సెప్టెంబర్ , 2023 ఆదివారం పేజీలు 4

# ప్రగతిపథంలో రాష్ట్రం పయనించాలి

**- జిల్లా కలెక్టర్లకు చీఫ్ సెక్రెటరీ సూచన..**



**నంద్యాల, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అన్ని జిల్లాలు ప్రగతిపథంలో పయనించేందుకు ప్రభుత ్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లెందుక వాటిని అమలు చేసేందుకు మరింత చేసి చర్యలు తీసుకోవాలని చీఫ్ సెక్రెటరీ డా.కె జవహర్‌రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లకు సూచిం చారు. శనివారంనంద్యాల జిల్లా కలెక్టరు కార్యాలయం విసి కాన్ఫరెన్స్ కార్యాలయం జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్‌తో పాటు జేసి రాహుల్ కుమార్‌రెడ్డి, డిఆర్వో పుల్లయ్య అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ రాబోయే పంటలకు నీటి లభ్యత, రెవిన్యూ, రీసర్వే, జాతీయ రహదారులకు టవర్‌లు, మార్క్‌ఫెడ్ గోడౌన్లకు భూ సేకరణ వ్యవసాయ, పశుసంవర్థకశాఖ, ఏడి డెవలప్‌మెంట్, మిల్లెట్ ప్రమోషన్, హౌసింగ్, ఇళ్ళపట్టాలు, ఇళ్ళ నిర్మాణం, గ్రామవార్డు సచివాలయాల్లో ఖాళీలు, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు, ఉపాధి హామి, జగనన్నకు చెబుదాం, స్పందన తదితర అంశాలపై మాట్లాడారు. స్పందన కార్యక్రమాన్ని సంతృప్తికరంగా పరిష్కరించాలని కోరారు.

## రానున్న రోజుల్లో ..
# నగరానికి తాగునీటి కష్టాలే..!



**కర్నూలు న్యూసిటీ, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** ఎంతో పేరు ప్రఖ్యాతులు కలిగి ఉమ్మడి ఆంధ్రరాష్ట్రం మొట్టమొదటి రాజధాని, రాయలసీమ ముఖద్వారమైన కర్నూలు నగరంలో 6 లక్షల మంది ప్రజానీకానికి రానున ్న రోజుల్లో తాగునీరు లేక అలమటించాల్సిన పరిస్థితి ఉంటుందని జిల్లా టిడిపి అధ్యక్షులు, ఎమ్మెల్సీ ్స బిటి నాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం వారు కర్నూలుకు తాగునీటిని అందించే మునగాలపాడు సమీపంలోని సమ్మర్ సో ్టరేజ్ ట్యాంకును సందర్శించి కర్నూలు నగర ప్రజలు ఎదుర్కొనబోయే తాగునీటి సమస్యపై వారు పలు అనుమానాలు వ్యక్తం చేశారు. బచావత్ ట్రిబ్యునల్ తీర్పును అనుసరించి తుంగభద్ర నుండి 4 టిఎంసిల నీటిని సాగు, తాగునీటి అవసరాలకు వాడుకునేందుకు వీలు కల్పించిందన్నారు. అలాగే జస్టిస్ బ్రిజేష్‌కుమార్ తీర్పుకూడ పునరుద్ఘాటించింది. ఇందలో 1/2 టిఎంసి నీటిని నగర వాసుల దాహార్తిని తీర్చేందుకు వీలు కల్పించిందన్నారు. సాగునీటి సంగతి దేవుడెరుగు కానీ ప్రస్తుతం ప్రజలకు 10 నుండి 20 రోజుల్లో కరూ ్నలు నగర ప్రజలకు తాగునీరు లేకుండపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. మూడు రాజధానులని, అందులో కర్నూలు న్యాయ రాజధాని అంటూ ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎలాగు అది చేయలేదు కనీసం కర్నూలు దాహార్తి తీరే ్చందుకు ముందుకు రండి అని కర్నూలు జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజాప్రతినిధులకు సూచన చేస్తున్నామన్నారు. ప్రజల దాహార్తిని తీర్చని పక్షంలో టిడిపి పార్టీ తరుపున అందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో సోమిశెట్టి నవీన్, యస్ అబ్బాస్, నరసింహుడు తదితరులు పాల్గొన్నారు.

# ముసురుకుంటున్న.. కరువు మేఘాలు..!

- అడుగంటుతున్న భూగర్భ జలాలు..
- సగటు వర్షపాతం నమోదు కాని ఆగస్టు..
- ఉమ్మడి కర్నూలు జిల్లాలో అన్నదాతల రోధన..
- రుణాలకు బ్యాంకర్లు మొండిచెయ్యి....
- ఆశ వదలకు ఆకాశం వైపు చూస్తున్న అన్నదాతలు..



**కోసిగి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** వాతావరణలో చోటుచేసుకున్న మార్పులు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయి.. వానలు తగ్గిపోయి..ఎండలు పెరిగిపోయి.. భూతాపం రోజురోజుకీ పెరిగిపోతోంది.. ఫలితంగా పంట పొలాలు ఎండిపోయే పరిస్థితులు నెలకొని ఉన్నాయి.. దిక్కుతోచని బక్కచిక్కిన రైతు ఇంకా ఆశతో ఆకాశం వైపు చూస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి.. దీంతో అన్నదాతలు కూలీలుగా మారి పిడికెడు మెతుకుల కోసం చలోమని వలసలు వెళ్తున్నారు.. ఇప్పటికే ఎన్నో కుటుంబాలు కర్నా ్టటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాలకు తట్టబుట్ట చేత పట్టుకుని వెళ్లిపోయారు.. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఇప్పటి వరకు సుమారు 2 లక్షల హెక్టార్ల మేరకు అన్ని రకాల పంటలు సాగు కావాల్సి ఉండగా ఖరీఫ్ సీజన్‌లో కేవలం అవి కాస్తా 50 వేల హెక్టార్లలో మాత్రమే పంటలు సాగు చేసినట్లు తెలుస్తోంది.. మిగిలిన లక్షన్నర హెక్టార్లు బీళ్లుగా ఉంటున్నాయి.. వేరుశెనగ 20వేల హెక్టార్లులో, పత్తి 25వేల హెక్టార్లుల్లో, ఉల్లి 70వేల హెక్టార్లులో సాగు చేసినా వర్షాభావం కారణంగా పంటలు ఎండుతున్నాయి.. పెట్టిన పెట్టుబడి చేతికి రావడం దుర్లభంగా మారిందని చెప్పవచ్చు.. ఆరుగాలం శ్రమించి అప్పులు చేసి నేల తల్లిని నమ్ముకుని భూమిలో పెట్టిన పంటలు కళ్ల ముందే ఎండిపోతుంటే అన్నదాతలు గుండెలు బాదుకుంటున్నారు.. ఇక వరిసాగు బోర్ల బావుల కిందనే సాగు చేసారు.. వాటి పరిస్థితి కూడా అగమ్యగోచరంగా తయారైంది.. దిక్కుతోచని స్థితిలో రైతు కొట్టుమిట్లాడుతున్నాడు.. మంత్రాలయం నియోజకవర్గ పరిధిలోని కోసిగి, కౌతాళం ప్రాంతాల్లో పత్తి, మిర్చి, ఉల్లి ఎక్కువగా సాగు చేస్తుంటారు..

• వివరాలు 2లో

"తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా కరువు మేఘాలు ముసురుకుంటున్నాయి.. అన్నదాతలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.. సెప్టెంబరు నెల వచ్చినా సరైన వర్షం లేక అరకొరగా వేసిన పంటలు మాడిపోతున్నాయి.. వాతావరణంలో వస్తున్న మార్పుల కారణంగా పగటి ఉష్ణోగ్రతలు రోజు రోజుకి పెరిగిపోతున్నాయి.. దీంతో భూగర్భ జలాలు రోజురోజుకీ తగ్గిపోతున్నాయి.. ముఖ్యంగా ఆగస్టు మాసంలో సగటు వర్షపాతం నమోదు కాలేదని వాతావరణ శాఖ అధికారులే చెబుతున్న పరిస్థితి.. ఫలితంగా కరువు మేఘాలు క్రమంగా ముసురుకుంటున్నాయి..పంటలు వేసే సాహసం చేయలేక రైతులు కూలీలుగా మారి బెంగుళూరు, గుంటూరు, మహారాష్ట్ర, చెన్నై తదితర ప్రాంతాలకు వలస పోతున్నారు"..

## వచ్చే ఎన్నికల్లో బిజెపి..
# వైసీపీలను ఓడించాలి

**- రాష్ట్ర సిపిఐ కార్యదర్శి కె.రామక్రిష్ణ**



**కోడుమూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** వచ్చే ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్రాలలో ఉన్న బిజెపి, వైసీపీ ప్రభుత్వాలను ఓడించాలని రాష్ట్ర సిపిఐ కార్యదర్శి కె.రామక్రిష్ణ పిలుపునిచ్చారు. కేం ద్ర, రా ష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడతూ రా ష్ట్ర వ్యాప్తంగా సిపిఐ తలపెట్టిన బస్సు యాత్ర శనివారం కోడుమూరుకు చేరింది. ఈసందర్భంగా కోడుమూరు సిపిఐ పార్టీ దాని అనుబంధ సంస్థల ప్రతినిధులు రాష్ట్ర సిపిఐ నాయకులకు ఘనంగా స్వాగతం పలికారు. కోడుమూరు మండలం ప్యాలకుర్తి గ్రామానికి బస్సు యాత్ర చేరుకోగాన్నే సిపిఐ పార్టీ శ్రేణులు భారీగా అక్కడికి చేరుకొన్నారు. అక్కడి నుంచి కోడుమూరు పట్టణం వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. బస్సు యాత్ర చేరుకోగానే పాత బస్టాండు అంతా ఎరుపు మయంగా మార్చేచాశారు. అడుగడుగునా ఎర్రజెండాల తోరణాలు, విప్లవగీతాలు, బాణసంచాలు పేల్చుతూ సందిడి చేశారు. అనంతరం స్థానిక పాతబస్టాండు ప్రాంతంలో చైతన్య రథంపై సిపిఐ నేత రామక్రిష్ణ ప్రసంగించారు. భారత దేశంలో బిజెపి పార్టీని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.

2లో

# ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్న టిజీ వెంకటేష్



**కర్నూలు రూరల్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త** వెంకాయపల్లె ఎల్లమ్మ అమ్మవారిని శనివారం మాజీ రాజ్యసభ సభ్యుడు, బిజెపి పార్టీ నాయకులు టీజీ వెంకటేష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుండి ఎల్లమ్మ దేవాలయం దగ్గర తాగునీటి సమస్య భక్తులను వేధించేదని దీనిని దృష్టిలో ఉంచుకుని ఆలయ చైర్మన్ బేతం కృష్ణుడు తన దృష్టికి తీసుకురావడంతో తక్షణమే ఇక్కడ ఉచిత మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రజలకు సేవలు అందించడంలో మనకు సంతృప్తినిస్తాయని, మానవసేవే మాధవ సేవ అని గుర్తించి ప్రతిఒక్కరు భాధ్యతతో మెలగి ఇతరులకు చేతనైనంత సహాయం చేసి సమాజానికి ఉపయోగపడాలన్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన టిజీ వెంకటేష్‌కి ఆలయ చైర్మన్ బేతం కృష్ణుడు సాదరంగా ఆహ్వానించి అమ్మవారి జ్ఞాపికను, శాలువా, పూలదండ, నిమ్మకాయల దండ ప్రసాదంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు, దేవాదాయ శాఖ జూనియర్ అసిస్టెంట్ సాయి తదితరులున్నారు.

# మహానంది ఆలయ ప్రాంతంలో ఎలుగుబంటి సంచారం



**మహానంది, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** ప్రముఖ శైవ క్షేత్రమైన మహానంది క్షేత్రంలో గత రెండు రోజులుగా ఈశ్వర్‌నగర్ కాలనీలో మరియు పెద్ద నంది సమీపంలో తెల్లవారుజామున ఎలుగుబంటి సంచరించినట్లు స్థానికులు తెలిపారు. దీంతో అటుగా వెళ్తున్న స్థానికులు దానిని ఈళలు, కేకలు పారద్రోలే ప్రయత్నం చేశారు. ఆలయ సమీపంలోని వసతి గృహ సమీపంలో పంటపొలాల్లోకి వెళ్లిపోయినట్లు స్థానికులు తెలిపారు. దీంతో ఆలయ పరిసర ప్రాంతాల్లో సంచరిస్తుందని ఆలయ సిబ్బంది భక్తులను అప్రమత్తం చేశారు. అంతేకాక అటవీశాఖ అధికారులకు సమాచారం అందించామని ఆలయ అధికారులు గ్రామస్థులు తెలిపారు. ఏదిఏమైనప్పటికి గత రెండు రోజులుగా ఎలుగుబంటి సంచారంతో భక్తులు, ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అటవీశాఖ అధికారులు సరైన చర్యలు తీసుకొని భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

## 8వ రోజు కొనసాగిన..
# ఎస్సై అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలు..!

**: ఎస్సై మెయిన్స్ పరీక్షకు ఈ రోజు 387 మంది ఎంపిక.**



**కర్నూలు, సెప్టెంబరు 02, ప్రభాతవార్త :** పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా రాయలసీమ జోన్ కు సంబంధించి ఎస్సై ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు కర్నూలు ఏపీఎస్పీ 2 వ బెటాలియన్ లో 8 వ రోజు దేహదారుడ్య పరీక్షలు జరిగాయి. ఈ దేహాదారుడ్య సామర్థ్య పరీక్షలను కర్నూలు రేంజ్ డిఐజి శ్రీ ఎస్. సెంథిల్ కుమార్ ఐపియస్ గారు, జిల్లా ఎస్పీ జి . కృష్ణ కాంత్, సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ పర్యవేక్షించారు. ఈ రోజు 800 మంది అభ్యర్దులకు గాను 550 మంది అభ్యర్దులు హాజర య్యారు. వీరికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత బయోమెట్రిక్, ఎత్తు, ఛాతి వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహించారు. అనంతరం వీరందరికీ ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లు 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు. 1600 మీటర్ల పరుగు పరీక్షలో 500 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. 439 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. 100 మీటర్ల పరుగు పరీక్షలో 439 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. 293 మంది అభ్య ర్థులు అర్హత సాధిం చారు. లాంగ్ జంప్ లో 439 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. 382 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. ఎస్సై మెయిన్స్ పరీక్షకు ఈరోజు 387 మంది అర్హత సాధించారు. గమనిక.. ఈవెంట్స్ కు వచ్చే అభ్య ర్థులు ఒరిజినల్ మార్కు లిస్ట్ లతో పాటు 3 సెట్స్ జిరాక్స్ కాపీలు (గెజిటెడ్ సంతకం తో )ఖచ్చితంగా తీసుకురావాలి. ఒరిజినల్ మార్క్ లిస్టులకు లామినేషన్ చేయించి ఉంటే జాగ్రత్తగా తొలగించుకొని రావాలని కంప్యూటర్ లో సర్టిఫికెట్లను స్కాన్ చేసి అప్ లోడ్ చేయడానికి వీలుగా ఉంటుందని జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ తెలిపారు.



# కన్నుల పండువగా శ్రీ రాఘవేంద్రస్వామి మహా రథోత్సవం..!

- ఘనంగా ఉత్తరారాధన వేడుకలు
- స్వామివారికి హెలికాప్టర్‌తో పూలవర్షం
- వైభవంగా వసంతోత్సవం
- రంగులు చల్లుకొని భక్తిపరవశమైన భక్తులు
- భవిష్యవాణి వినిపించిన పీఠాధిపతి
- స్వామివారిని దర్శించుకున్న పలువురు నాయకులు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



భక్తుల కోలాటాలు,గొరవయ్యల నృత్యాలు, హరిదాస కీర్తనలు,జయహో రాఘవేంద్ర అంటూ భక్తుల భక్తిపారవశ్యం మధ్య కొలిచేవారి కొంగుబంగారం శ్రీ రాఘవేంద్రస్వామి మహా రథోత్సవ వేడుకలు శనివారం మంత్రాలయంలో కన్నుల పండువగా జరిగాయి.ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో 352వ సప్త రాత్రోత్సవాలలో భాగంగా ఉత్తరారాధన వేడుకలు ఘనంగా చేశారు. శ్రీమఠంపీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా స్వామివారికి వేకువజాము నుండే సుప్రభాతసేవ,నిర్మల విసర్జన సేవ,ఉత్సవ రాయర పాదపూజ,విశేష పంచామృ తాభిషేకం, వేదవ్యాసుల పూజ,అలంకార సంతర్పణ, అష్టోదకం, కనకాభిషేకం,మహా మంగళ హారతి తదితర పూజలు నిర్వహించారు.అనంతరం ఉత్సవ మూర్తులను శ్రీమఠం నుండి సంస్కృత పాఠశాల వరకు ఊరేగింపుగా తీసుకెళ్ళి రంగులు చల్లుకొని వసంతోత్సవం నిర్వహించారు.ఉత్సవ మూర్తుల ప్రతిమను మహారథంపై ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పీఠాధిపతి మహారథంపై నుండి భక్తులకు భవిష్యవాణి వినిపించారు.





**మంత్రాలయం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** శ్రీమఠం ముందుభాగంలో ఉన్న కారిడార్ నుండి ముఖద్వారం మీదుగా శ్రీ రాఘవేంద్రస్వామి సర్కిల్ వరకుజయహో రాఘవేంద్ర అంటూ శ్రీ రాఘవేంద్రస్వామి నామస్మరణ చేస్తూ మహా రథోత ్సవం నిర్వహించారు. శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు ప్ర త్యేక హెలికాప్టర్‌తో మహారథంపై స్వామివారికి పూలవర ్షం కురిపించారు. దీంతో భక్తులు భక్తిపారవశ్యంలో మునిగితే లారు. మహా రథోత ్సవం తిలకించడానికివివిధ ప్రాంతాలనుండి తరలివచ్చిన భక్తులకు శ్రీమఠం అధికారులు అన్నదానం, ఉచిత వైద్య సౌకర్యం, పార్కింగ్, తాగునీరు తదితర వసతులను కల్పించారు. ఈ మహా రథోత ్సవంలో పలువురు రాజకీయ నాయకులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందారు. టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి, వైసిపి యువజన నాయకులు వై.ప్రదీప్‌రెడ్డి, మండల కన్వీనర్ భీంరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ పన్నగ వెంకటేష్, సర్పంచ్ భీమయ్య తదితరులు పాల్గొని పీఠాధిపతిచే ఫల, పుష్ప, మంత్రాక్షతలతో ఆశీర్వదించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా డిఎస్‌పి సీతారామయ్య, సిఐ శ్రీనివాసులు, ఎస్ఐ వేణుగోపాల్‌రాజు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు:శ్రీ రాఘవేంద్రస్వామి 352వ సప్త రాత్రోత ్సవాల్లో భాగంగా శ్రీమఠంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఇందులో భాగంగా బెంగళూరు పట్టణానికి చెందిన డా.రక్షా కార్తీక్ నటన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డ్యాన్ ్సవారు చేసిన భరతనాట్యం భక్తు లను ఆకట్టుకుంది. హైదరాబాద్ పట్టణా నికి చెందిన డా.నీలిమ సుదర్శన్ చేసిన కర్ణాటక సంగీత కచేరి భక్తులను అలరించింది. ఈ కార్యక్రమం లో రాష్ట్రపతి అవార్డు గ్రహీత, పండిత కేసరి రాజా ఎస్ గిరియాచార్, ఏఏఓ మాధవశెట్టి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి, మేనేజర్‌లు ఎస్‌కె శ్రీనివాస రావు, వెంకటేష్‌జోషి, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి, పిఆర్‌ఓ వ్యాసరాజాచారి. ద్వారపాలక అనంతస్వామి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ముసురుకుంటున్న.. కరువు మేఘాలు..!

**(తరువాయి)** వర్షాలు లేకపోవడంతో మొక్కలు చనిపోతున్నాయని పలువురు రైతులు వాపోతున్నారు.. గతంలో ఎన్నడూ లేని పరిస్థితులు నేడు నెలకున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.. ఆగస్టు నెలలో సగటు వర్షపాతం నమోదు కాలేదు సరికదా సెప్టెంబరులో కూడా వర్షాలు పడే సూచనలు తక్కువగా ఉన్నాయని వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా తెలుస్తోంది.. సెప్టెంబరు మాసంలో వర్షాలు పడకపోతే పూర్తిగా కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశాలు లేకపోలేదు.. వాతావరణ పరిస్థితులపై వ్యవసాయ శాఖ అధికారులు ముందస్తుగా రైతులను హెచ్చరించకపోవడం, ఫలితంగా వరి పొలాలు సాగు చేయడం నీరులేక ఎండిపోవడం తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చింది.. ఏది ఏమైనా గతంలో ఎన్నడు లేని విధంగా తుంగభద్ర ఆయకట్టు ప్రాంతంలో రైతాంగం గడ్డు పరిస్థితులు ఎదుర్కొక తప్పదు..

**సహకరించని బ్యాంకర్లు:** అన్నదాతకు అవసరమైన రుణాలు మంజూరు చేయడంలో బ్యాంకర్లు ఏ మాత్రం సహకరించడం లేదని రైతులు తెలుపుతున్నారు.. జిల్లా కలెక్టర్ ఇచ్చిన రుణ లక్ష్యాలు పూర్తి చేయడంలో బాగా వెనుకబడి ఉన్నట్లు తెలుస్తోంది.. గతంలో చేసిన పంట రుణాలకు సంబందించి వాటిని ఎత్తి తిరిగి రుణాలు ఇచ్చినట్లు బ్యాంకర్లు రాస్తున్నట్లు తెలుపుతున్నారు.. రైతులు అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి సాగు చేసిన పంటలు వడ్డీకి చాలక ఉన్న భూములు అమ్ముకుంటూ వలస వెళ్తున్నారు.. ప్రతి నెల జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశంలో తీసుకుంటున్న పంట రుణాల నిర్ణయాలు కాగితాలకే పరిమితం అవుతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి.. ప్రభుత్వం సైతం సబ్సిడీ విత్తనాల పంపిణీలో చేతులెత్తేయడంతో రైతులు విలవిలలాడు తున నరు.. అధిక ధరలకు వేరుశెనగ కాయలు కొనుగోలు చేసి భూమిలో విత్తినా దుక్కిలోనే ఎండిపోతున్నాయని తెలుపుతున్నారు.. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని పంట నష్ట పరిహారం అందచేయాల్సి న అవసరం ఎంతైనా ఉంది..

## వచ్చే ఎన్నికల్లో బిజెపి.. వైసీపీలను ఓడించాలి

**(తరువాయి)** భారత ప్రధాని నరేంద్రమోదీ పాలన విధానంలో దేశ వ్యాప్తంగా లక్షలాధిగా పరిశ్రమలు మూతపడ్డాయన్నారు. దేశంలో నిరుద్యోగ సమస్యలు తీవ్రంగా పెరిగాయని, నిత్యావసర సరుకులు,పెట్రోల్,డిజిల్ ధరలను పెంచి సామాన్యుల నడ్డివిరిచారన్నారు. గత తొమ్మిదిన్నర ఏళ్ల పాటు నరే ంద్ర మోదీ విదేశీ పర్యటనలు చేసి,స్వదేశ సంక్షేమాన్ని మరిచాడన్నారు. బిజెపి ప్రభుత ్వ విధానాల వల్ల నేడు అన్ని రంగాలల్లో అదోగతి పాలైందన్నారు. విభజన తరువాత ఆంధ్రరాష్ట్రానికి ఇవ్వాల్సి న ప్రత్యేక హోదాను నేటికి కూడా వాటి గురించి ప్రస్తావన చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇక పోతే రాష్ట్రంలోని వైకాపా ప్రభుత్వం బిజెపికి కిబోర్డుగా మారిందన్నారు. విభజన తరువాత రాష్ట్రానికి ఇవ్వాల్సి న ప్రత్యేక హోదాను తీసుకురావడంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. గత నాలుగన్నర ఏళ్ల కాలంలో వైకాపా చేసింది ఏది లేదన్నారు. ప్రజా సంక్షేమ పథకాల పేరుతో రాష్ట్రాని ఆర్థిక భారాన్ని మోయలేనంతగా చేశారన్నారు. వైకాపా ప్రభుత్వంతో అభివృద్ధి లేక పోయినా, ప్రజలకు కనీస అవసరాలకు ఉపయోగపడే పనులు ఎక్కడా జరగడం లేదన్నారు. ఇలాంటి బిజెజి,వైకాపా ప్రభుత్వాలను వచ్చే ఎన్నికల్లో సాగనంపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఐ నాయకులు బి.క్రిష్ణ,బి.రాజు,మునుస్వామి,ధూళ్లభాస్కర్,ఎం.రాముడు,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వాయర్‌లో మహిళా మృతదేహం లభ్యం

**వెలుగోడు,సెప్టెంబర్ 2,ప్రభాతవార్త:**



వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో గుర్తు తెలియని మహిళా మృతదేహం శనివారం లభ్యమైనట్లుగా ఎస్సై తెలిపారు. మృతి చెందిన మహిళా వయస్సు 35నుండి 40 ఏళ్ళు ఉండవచ్చునని, ఆమె చేతి మీద సుజాత అని పచ్చబొట్టు ఉన్నట్లుగా ఎస్సై తెలిపారు. ఆమె గురించి ఆచూకి తెలిసిన వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు.

## గ్రామాల్లో మలేరియా సోకకుండా గట్టి చర్యలు

**గోనెగండ్ల సెప్టెంబరు 2 ప్రభాతవార్త :** గ్రామాల్లో మలేరియా వ్యాధి సోకకుండా ఆరోగ్య సిబ్బంది గట్టి చర్యలు తీసుకోవాలని ప్రజలకు సూచనలు సలహాలు అందజేయాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి సాయిబాబా వైద్యసిబ్బందిని కోరారు.శనివారం మండల కే ంద్రమైన గోనెగండ్లలోని ఆసుపత్రిని ఆయన తనిఖీ చేశారు.అలాగే రక్త పరీక్షల ల్యాబ్‌ను పరిశీలించారు.రక్త పూతలను ఎప్పటి కప్పుడు వెంటనే పరిశీలించి జ్వరంతో బాధ పడుతున్న వారికి వైద్యసేవలు అందించాలని కోరారు.మరియూ డెంగ్యూ,మలేరియా,జ్వరంతో వచ్చిన ప్రతి ఒక్కరికి రక్త పరీక్షలు చేయాలని ఆయన ల్యాబ్ టెక్నిషియన్‌కు సూచించారు.మండల కేంద్రమైన గోనెగండ్లలో చింతలాముని స్వామి దేవాలయం దగ్గర ఉన్న బావి,స్టేట్ బ్యాంకు దగ్గర ఉన్న నీటి కుంటలో దోమలు ఎక్కువగా ఉండటంతో వాటి నివారణ కోసం గాంబుషియా చేపలను వదిలినట్లు తెలిపారు.ఈ చేపలు దోమల గుడ్లను లార్వాలను తినేస్తాయని దీంతో దోమలు పెరగకుడా ఉంటాయని తెలిపారు.

## మరపురాని మహానేత వైయస్ఆర్

**నందవరం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** మరపురాని మహానేత డా.వైయస్ రాజశేఖర్‌రెడ్డి అని మండల కన్వీనర్ శివారెడ్డి గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన నందవరం సచివాలయం దగ్గర ఆయన వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి మౌనం పాటిస్తు ఘన నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు, బలహీనవర్గాల వారి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘతన డా.వైయస్ఆర్‌కే దక్కిందన్నారు. రాజశేఖర్‌రెడ్డి చనిపోయి 14సంవత ్సరాలు అయినప్పటికి ఆయన పేదల కోసం అమలు చేసిన పథకాలతో ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచారని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి తండ్రి ఆశయసాధనకై కృషిచేస్తు రాష్ట్ర ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న ఉద్దేశ్యంతో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. రాబోయే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిని చేయాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ తోట సావిత్రి, పంచాయితీ సె క్రెటరీ రంగనాయకులు, రమేష్‌గౌడ్, యల్లయ్య గౌడ్, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## సర్వజన వైద్యశాల జూనియర్‌అసిస్టెంట్‌పై సస్పెన్షన్ వేటు

**కర్నూలు అర్బన్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో జూనియర్ అసిస్టెంటుగా పనిచేస్తున్న ఏ శ్రీనివాసులను సస్పెండ్ చేస్తు ఉత్తర్వులు జారీచేసినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ వి వెంకటరంగారెడ్డి తెలిపారు. స్టేషనరీ దుకాణాల ధృవీకరణపై స్టేషనరీ విభాగంలోని స్టాక్ రిజి ష్టర్‌లు సక్రమంగానిర్వహించడం లేదని స్టాక్ యొక్క రసీదులు, రిజిష్టర్‌లో నమోదులకు సంబంధించిన వ్యత్యాసాల కారణంగా తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు స్టేషనరీ దుకాణాలు సీజ్ చేసినట్లు తెలిపారు. దీనికి సంబంధించిన సెక్షన్ క్లర్క్ ఎ శ్రీనివాసులు 2-09-2023 తేది నుండి తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు విచారణలో పెండింగ్‌లో ఉంచబడ్డారు. ఆసుపత్రి స్టేషనరీ, అవకతవకలపై సమగ్ర విచారణ చేస్తు కమిటీని నియమిస్తు ఉత్తర్వులు జారీచేశారు. కార్యక్రమంలో సిఎస్ఆర్ఎంఒ డా.వెంకటేశ్వర్‌రావు, డిప్యూటి సిఎస్ఆర్ఎంఒ డా.హేమ నళిని, అసుపత్రి అడ్మిన్స్ట్రేటర్ శివబాల నగంజన్, ఏడి రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెలో స్థిరస్థాయిగా నిలిచిన నాయకుడు వైఎస్సార్



**ఆత్మకూరు సెప్టెంబర్2,ప్రభాతవార్త:** వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజలో గుండెలో స్థిరస్థాయిగా నిలిచిన మహానుబావుడని ఆత్మకూరు మార్కెట్‌యార్డు చైర్మన్ బాలస్వామియాదవ్, ఆఖిల భారత యాదవ మహసభ శ్రీశైలం నియోజకవర్గం కన్వీనర్ శివరామకృష్ణ యాదవ్, జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి రఘురాముడు యాదవ్, గాంతి రమణ యాదవ్‌లు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని స్మృతివనంలో వైఎస్ రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతి సందర్బంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళ్లులు అర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రైతన్నల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆపదలో ఉన్న ప్రజలందరిని ఆదుకునే వ్యక్తి వైఎస్సార్ అని కొనియడారు. తండ్రి బాటలోనే తనయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్న సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తు దేశంలోనే మొదటి స్థానంలో నిలిచారన్నారు.

## సంక్షేమ సారధి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి

**ఆత్మకూరు సెప్టెంబర్2,ప్రభాతవార్త:** ప్రజల గుండెలో చిరస్థాయిగా నిలచిన మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఎంఎ రషీదులు అన్నారు. శనివారం పట్టణంలోని నంద్యాల టర్నింగ్‌లో వైఎస్సార్ 14వ వర్ధంతి సందర్బంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లులు అర్పించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ఆ మహనీయున్ని స్మరించుకుంటూ ఆయన అమలు చేసిన సంక్షేమాని ప్రజలు నేటికి గుర్తు చేసుకుంటూన్నరని తెలిపారు. సంక్షేమ సారది డాక్టర్ వైఎస్సార్ రాజశేఖరరెడ్డికి నివాళులు అర్పించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు సయ్యద్‌మీర్, శాలి ఫైల్వాన్, కుదుష్, కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు శ్రేయస్సు జగనన్న ధ్యేయం

**నందవరం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నిరుపేద రైతుల శ్రేయస్సు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ముగతి సర్పంచ్ వీరుపాక్షిరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని ముగతిలో డయాసిస్‌తో బాధపడుతున్న గొల్ల రంగన్నకు ప్రభుత్వం అండగా ఉండేలా ప్రతి నెల రూ.10 వేలు పింఛన్ అందించి వారి కుటుంబాలకు అండగా నిలిచారన్నారు. గ్రామంలో నూతనంగా మంజూరు చేసిన 16 పింఛన్లను లబ్దిదారులకు అందజేశారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎన్నడు లేనివిధంగా కుల మత, వర్గ పార్టీ బేదం లేకుండా అర్హతే ప్రమాణికంగా పథకాలు అందిస్తున్న ఘనత సిఎం జగన్‌దే అన్నారు. కార్యక్రమంలో గ్రామ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కృషి ; సింగిల్‌విండో చైర్మన్

– పింఛన్‌లను పంపిణీ చేసిన చైర్మన్



**మిడుతూరు, సెప్టెంబర్02, ప్రభాతవార్త ;** ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని సింగిల్‌విండో చైర్మన్ తమ్మిదల నాగతులసిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి ఆదేశాల మేరకు దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకల్లో పాల్గొన్నారు. మహానేతకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు, రైతుల సంక్షేమానికి వైఎస్సార్ ఎంతో కృషి చేశారన్నారు. ఆయన అడుగుజాడల్లో ఆయన తనయుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందుకెళ్తున్నాడని చెప్పారు. మహానేత చేసిన సేవలను కొనియాడారు. అనంతరం గ్రామంలో నూతనంగా మంజూరైన పింఛన్‌లను సర్పంచ్ టి.ఉషారాణి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సర్వేశ్వరరెడ్డి, చిన్నపుల్లారెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, అబ్దుల్ కరీం, అజీజ్, వైస్ ఎంపీపీ నభిరసూల్, ఎల్లారెడ్డిలు పాల్గొన్నారు.

## పగటిపూట విద్యుత్ ఇవ్వాలని రైతులు ధర్నా

**నందికొట్కూరు,సెప్టెంబర్ 2,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొణిదేల గ్రామంలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద విద్యుత్ కోతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పగటిపూట విద్యుత్ ఇవ్వాలని కోరుతు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గిత్తా జయసూర్య, టిడిపి మండల కన్వీనర్ ఓబుల్‌రెడ్డి మాట్లాడుతు వర్షాలు పడలేదని బోరు బావుల కింద పంటలు వేసుకున్న రైతులు విద్యుత్ కోతలతో తీవ్రంగా నష్టపోతున్నారని, రైతు ప్రభుత్వం అంటునే రైతులను నట్టేట ముంచుతున్నారని, రైతులకు పగటిపూటనే ఏడు గంటలు విద్యుత్ ఇవ్వాలని లేని పక్షంలో రైతులతో కలిసి ఆంధోళనలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి అధ్యక్షులు ముర్తుజావలి, స్తానిక నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి

**నంద్యాల రూరల్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు డా.రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతిని ఘనంగా నిర్వహించి పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అరి ్పంచారు. ఈసందర ్భంగా దాసరి చింతలయ్యమాట్లాడుతూ వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా చేవెళ్ళ నుంచి ఇచ్చాపురం వరకు 1650 కిలోమీటర్ల పాదయాత్ర చేసి ప్రజల కష్టాలు తెలుసుకొని వారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు ఉచిత కరెంటుపై సంతకం చేసి ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్‌గృహకల్ప, 104, 108, మహిళలకు పావులా వడ్డీ, మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్, పేదవారికి కార్పొరేట్ ఆసుపత్రి వైద్యం, ఫీజు రీయింబర్స్‌మెంటు పథకాలు ప్రవేశపెట్టి ఆంధ్రప్రదేశ్‌ను రైతు రాజ్యంగా తీర్చిన ఘనత రాజశేఖర్‌రెడ్డి గారికి దక్కిందన్నారు. నేటికి ఆయన ఫోటోలు అటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో పూజ గదుల్లో పెట్టుకొని పూజలు చేస్తున్నారన్నారు. అనాడు కాంగ్రెస్ పార్టీలో అనేక పదవులు చేసి పిసిసి అధ్యక్షులుగా, ముఖ్యమంత్రిగా, ఎఐసిసి అధ్యక్షులు సోనియాగాంధీ ఆరోజు ప్రధానమంత్రి డా.మనోహ్మసింగ్ మన్ననలు పొందిన నాయకులు రాజశేఖర్‌రెడ్డి అని కొనియాడారు. వైయస్ చేసిన సంక్షేమ పథకాలు వైసీపీ నాయకులు చెప్పుకునే అర్హత లేదని చింతలయ్య అన్నారు. ఈకార్య క్రమంలో జిల్లా సెక్రెటరీ అబ్దుల్ రహిమాన్, టౌన్ ఉపాధ్యక్షులు శివరామిరెడ్డి, చాబోలు సలాం, రియాజ్, ఆనందరావు, సేవాదళ్ మహిళా అధ్యక్షులు విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డుఅసిస్టెంట్‌లకు జీతాలు పెంచాలనీ వినతి

**పగిడ్యాల, సెప్టంబరు 2,ప్రభాతవార్త** జాతీయ ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్ ్న ఫీల్డు అసిస్టెంట్‌లు జీతాలు పెంచాలనీ కోరుతూ అంబుడ్ ్స మెన్ సురేంద్రకుమార్‌కు శనివారం వినతిపత్రంసమర్పించారు. పగిడ్యాల మండల కేంద్రానికి వచ్చిన సందర్బంగా అంబుడ్స్‌మెన్ సురేంద్రకుమార్‌కు ఫీల్డు అసిస్టెంట్‌లు జీతాలు పెంచాలనీ అదేవిధంగాతమ సమస్యలను పరిష్కరించాలనీ వినతిపత్రంలో పేర్కొన్నట్లు ఫీల్డు అసిస్టెంట్‌లు తెలిపారు.సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికితీసుకెళ్తానని అంబుడ్స్‌మెన్ తెలిపినట్లు ఫీల్డు అసిస్టెంట్‌లు తెలిపారు.

## ఈనెల 4 నుంచి 9 వరకు ఉపాధ్యాయులకు శిక్షణ

**నంద్యాల విద్య, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** జిల్లాలోని 29 మండలాల్లో పనిచేసే ఉపాధ్యాయులు ముగ్గరులు డిఆర్పీలు ప్రాథమిక పాఠశాల నుంచి ఖచ్చింతంగా హాజరుకావాలని జిల్లా విద్యాశాఖాధికారి కె సుధాకర్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన అదేశాల మేరకు ఈశిక్షణ తరగతులకు ఉపాధ్యాయులు, డిఆర్పీలు హాజరుకావాలి. అనంతపురం జిల్లాలోని బుక్కరాయపట్నం జాతీయ రహదారి 474 పక్కనున్న వైవి శివారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఈ శిక్షణా కార్యక్రమం ఉంటుంది. ఎఫ్ఎల్ఎన్ ఫౌండేషన్ లిటరసీ మరియు న్యూమరసి శిక్షణాకార ్యక్రమం ఉంటుంది. జిల్లాలోని 29 మండలాల్లో మండలానికి ముగ్గరు చొప్పున 86 మంది ఈశిక్షణకు ఖచ్చితంగా హాజరుకావాల్సి ఉంటుంది. ఏవరుకూడ గైర్హాజరు కావడానికి వీలు లేదు. ఏ ఒక్క డిఆర్పీ హాజరుకాకపోయిన సంబంధిత ఎంఇఓలు బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. హాజరుకాకపోయినచో వారిపై శాఖపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## వైభవంగా పంటల దేవుని మహోత్సవం

– తిలకించేందుకు వేలాదిగా తరలివచ్చిన భక్తులు


**దేవనకొండ,సెప్టెంబరు 2,ప్రభాతవార్త :** మండల పరిధిలోని నల్లచెలిమిల గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పంటల దేవుడి మహోత్సవం శనివారం వైభవంగా జరిగింది. ప్రతి ఏడాది శ్రావణమాసంలో మూడవ శనివారం పంటల దేవుని ఉత్సవం జరగడం ఆనవాయితీ. ఈ ఉత్సవాలను తిలకించేందుకు తెలంగాణ,ఆంధ్ర,కర్ణాటక నుండి వేలాదిమందిగా భక్తులు తరలివస్తారు. అందులో భాగంగా స్వామి వారి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఉంచుకుని అశ్వాన్ని అనుసరిస్తూ పల్లకిలో గన్నెరపూల దండలను ఉంచుకుని గ్రామ సమీపంలో సుమారు 1కి.మీ దూరంలో ఉన్న కొండ చరియల దగ్గరకు మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకెళ్తారు. పూజారి కొండ దగ్గర ఉన్న కొలనులో స్నానాన్ని ఆచరించి మూడు గన్నెరపూల దండలను పూజారి మంత్రాలను జపిస్తూ ఉంటే ఒకదాని వెంట కొండ చరియల్లోకి వెళ్తాయి. ఈ పంటల దేవుని మహోత్సవం అర్ధరాత్రి వరకు కొనసాగడంతో పంటల దేవుడి భవితవ్యం నేడు వెలవడనుంది. దండలు నలగకుండా వస్తే పంటలు బాగా పండుతాయని, ఒకటి,రెండో దండ నల్లగా కాకుండ వస్తే ఎర్రనేల పంటలు బాగా పండుతాయని నలిగి వస్తే ఎర్రనేలల పంటలు బాగాపండవని నలగకుండా వస్తే నల్లరేగడి పంటలు బాగా పండుతాయని భక్తుల నమ్మకం. ఆలయ అర్చకులు దండలు వచ్చిన తీరును బట్టి పంటల వివరాలను వెల్లడిస్తారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ ఎస్ఐ భూపాలుడు ఆద్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

## రాజన్నకు గుండం శేషిరెడ్డి ఘననివాళి

**బనగానపల్లె,సెప్టెంబర్2,ప్రభాతవార్త:** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి కార్యక్రమాన్ని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు.పలుకూరు గ్రామంలో గుండం శేషిరెడ్డి తమ నివాసంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా గుండం శేషిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సంక్షేమ పథకాలు ప్రజలకు అందించారని అందుకే రాజన్నను పేదలు మరువకుండా గుర్తుంచుకున్నారని ఆయన తెలిపారు.రాయలసీమ ప్రాంతంలో ఫ్యాక్షన్ భూతానికి చరమగీతం పాడింది రాజన్న అన్నారు. 104 మరియు 108 అంబులెన్స్ సేవలు అందుబాటులోకి తెచ్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గుండం భాస్కర్‌రెడ్డి,తిరుమలరెడ్డి,సచివాలయ కన్వీనర్ వెంకటసుబ్బారెడ్డి,కాటసాని పుల్లారెడ్డి,వెంకటేష్,కార్పెంటర్ రాము,జగదీశ్వరరెడ్డి, రాంబాబు, శ్రీకాంత్,యోహాన్,వైసీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి ఇద్దరికి తీవ్ర గాయాలు

**బనగానపల్లె,సెప్టెంబర్2,ప్రభాతవార్త:**



బనగానపల్లె-అవుకు మార్గంలో బనగానపల్లె పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాళ్లకొత్తూరు గ్రామ సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ఇద్దరు గాయపడిన సంఘటన చోటు చేసుకుంది.చాగలమర్రి మండలం చక్రవత్తులపల్లె గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు అవుకు మండలం వేములపాడు గ్రామంలో వివాహ వేడుకకు హాజరయ్యేందుకు వెలుతుండగా ఈ ప్రమాదం జరిగింది.వీరు వేములపాడు వైపు వెలుతుండగా అవుకు నుండి వస్తున్న లారీ వీరు ప్రయాణిస్తున్న బైక్‌ను ఢీకొనింది.ఈ సంఘటనలో సుధాకర్ అనే వ్యక్తి మృతి చెందగా నరసింహ మరియు చరణ్‌లు తీవ్రంగా గాయపడ్డారు.గాయపడ్డ వారిని 108 వాహనంలో బనగానపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు.గాయపడ్డవారిని కాటసాని నాగార్జునరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్‌లో నంద్యాల ప్రభుత్వవైద్యశాలకు మెరుగైన చికిత్స కోసం తరలించారు.ప్రమాద సంఘటన సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు యువనాయకులు కాటసాని ఓబుళరెడ్డి మరియు ఎమ్మెల్యే సోదరుడు,అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డిలు ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లారు.తీ వ్ర గాయాలతో ఉన్న ఇద్దరిని అంబులెన్స్‌లో నంద్యాలకు తరలింపజేశారు.క్షతగాత్రుల కుటుంబ సభ్యులను పరామర్శించి వారిని ఓదార్చారు.వాహనదారులు పరిమితికి మించి వేగంగా వెళ్లరాదని లేకుంటే ప్రమాదాలబారిన పడతారని కాటసాని ఓబుళరెడ్డి తెలిపారు.రోడ్డు మీద ప్రయాణం చేసేటప్పుడు ఎదురుగా వాహనాలు నడిపేవారు కూడా తగిన జాగ్రత్తలు తీసుకుని వాహనాలను నడపాలని ఇందుకు అధికారులు తగిన చొరవ తీసుకుని తగిన చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు.తమ దివంగత సోదరుడు కాటసాని నాగార్జునరెడ్డి పేరున ఏర్పాటుచేసిన ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత అంబులెన్స్‌లో గాయపడినవారిని నంద్యాల వైద్యశాలకు తరలించామని ప్రమాద సమయంలో ఈ అంబులెన్స్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కాటసాని ఓబుళరెడ్డి,కాటసాని తిరుపాల్‌రెడ్డిలు తెలిపారు.

## ఇద్దరి వ్యక్తులపై కేసు నమోదు

**ఆదోనిటౌన్, సెప్టెంబర్01, ప్రభాతవార్త ;** అక్రమ మద్యం సరఫరా జరగకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటామని సెబ్ సీఐ హరికృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఆదోని మండలంలోని మదిర గ్రామం వద్ద ఆదోని పట్టణానికి చెందిన గొల్ల విజయ్, బోయ నాగరాజు అనే ఇద్దరు వ్యక్తులు మోటార్‌సైకిళ్లపై 10 బాక్సులు ఓసీ డీలక్స్ విస్కీ కర్ణాటక మద్యం రాణా చేస్తుండగా గుర్తించి అరెస్టు చేసే క్రమంలో ఇద్దరు తప్పించుకుని పారిపోయారన్నారు. ప్రాపర్టీని స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సదరు వ్యక్తులను త్వరలోనే పట్టుకుని రిమాండ్‌కు తరలిస్తామని చెప్పారు. ఎప్పటికప్పుడు అక్రమంగా మద్యం సరఫరా గాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అక్రమ మద్యం సరఫరా జరగకుండా గట్టి నిఘా ఉంచామన్నారు. ఈ దాడుల్లో సెబ్ ఎస్ఐలు మధుసూదన్‌రెడ్డి, పీసీలు శ్రీనివాస్, రోహిన్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆద్వర్యంలో రక్తదానం

**ఆస్పరి,సెప్టెంబరు 2,ప్రభాతవార్త :** జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు పురస్కరించుకుని జనసేన పార్టీ ఆద్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. శనివారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక గాంధీ పార్కులో జనసేన పార్టీ నాయకులు అరవింద,బడేసాబ్‌ల ఆద్వర్యంలో కేక్‌కట్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో 35మంది జనసైనికులు రక్తదానం చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అన్ని దానల్లో కన్నా రక్తదానం చాలా గొప్పదన్నారు. రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలన్నారు. రక్తదానం చేయడం వల్ల నిండుప్రాణాన్ని కాపాడి వారవుతామన్నారు. కావున ప్రతిఒక్కరు రక్తదానం చేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో జనసేనకు అధికారం ఇస్తే మున్ముందు ఎన్నో సేవా కార్యక్రమాలు,సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిల్లో రోగులకు బ్రెడ్లు,పండ్లు పంపిణీ చేశారు. తదనంతరం రక్తదానం చేసిన జనసైనికులకు మెమెంటో,సర్టిఫికేట్లు,సభ్యత్వ కార్డులు అందచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శివ,సాయి,హనుమేష్,ప్రసాద్,మంజు, వీరేష్,కార్తీక్,వినోద్, మనోజ్,ప్రతాప్, రంజిత్, మధు,శీను,చంద్ర,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి నుంచి విద్యార్థినీలు క్రమశిక్షణ అలవర్చుకోవాలి

**పగిడ్యాల, సెప్టంబరు 2,ప్రభాతవార్త :** చిన్ననాటి నుంచి విద్యార్థినీలు క్రమశిక్షణ అలవర్చుకోవాలనీ మండల విద్యాశాఖాదికారి పి.సుభాన్ అన్నారు. పగిడ్యాల మండలం లక్ష్మాపురం అంచవద్దఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో శనివారం ఉదయం నిర్వహిస్తున్న ప్రార్థన కార్యక్రమంలో మండలవిద్యాశాఖాధికారి పి.సుభాన్ హజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తల్లిదండ్రుల, గురువులను గౌరవించాలన్నారు. క్రమశిక్షణను అలవరుచుకోవాలనీ, ఒక లక్ష్యంతో విద్యను అభ్యషించి గమ్యం చేరేవరకు విశ్రమించరాదన్నారు. సమయాన్ని వృధా చేయకుండా ఇష్టంతోచదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలనీ మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ విద్యార్థినీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో మహానాయకునికి ఘన నివాళీలు

**కొత్తపల్లి,సెప్టెంబర్ 2,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొత్తపల్లిలో దివంగత నేత స్వర్గీయ డా.వై.యస్.రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి సంధర్భంగా జడ్పీటిసి సోముల సుధాకర్‌రెడ్డి, వైకాపా మండల కన్వీనర్ కె.సుధాకర్‌రెడ్డి వై.యస్. విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు వై.యస్.రాజశేఖర్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో చెరగని ముద్రవేసుకున్న మహానాయకుడని, బడుగు బలహీన వర్గాల వారికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి జనహృదయాలలో చిరస్థాయిగా నిలిచిన నాయకుడని, నేను ఉన్నాను అంటూ భరోసా ఇచ్చిన ఏకైక నాయకుడని, వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాగంపల్లి సోసైటి చైర్మన్ గౌరు జనార్ధన్‌రెడ్డి, వైకాపా నాయకులు నాగఎల్లయ్య రహంతుల్లా, నాగార్జునరెడ్డి, శ్రీనువాసులు, పాలెం లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పంటనమోదు తప్పనిసరి

**పత్తికొండ,సెప్టెంబరు 2,ప్రభాతవార్త :** ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైతులు వేసుకున్న పంటలను రైతన్నలు తప్పక పంటనమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి వెంకటరాముడు,వ్యవసాయ విస్తరణ అధికారి రియాజ్ భాషాలు తెలిపారు. శనివారం పంటనమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటనమోదు చేసుకోవడం వల్ల ప్రభుత్వం అందించే రైతుభరోసా,పిఎం కిసాన్,ఉచిత పంటల భీమా,ఇన్సూరెన్స్ వంటి పథకాలు రైతులకు వర్తిస్తాయన్నారు. కావున ప్రతిఒక్కరు పంటనమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ శ్రీనాథ్,రైతుభరోసా సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## వర్కూరులో ఉచితి వైద్య శిబిరంను ప్రారంభించిన వైసీపీ నేత ఆదిమూలపు సతీష్

**కోడుమూరు,సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** కోడుమూరు మండలం వర్కూరు గ్రామంలో శనివారం ఇక్కడ నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంను రాష్ట్ర వైసీపీ వైద్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిమూలపు సతీష్ ప్రారంభించారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతి వేడుకల సందర్భంగా ఆయన వైఎస్సార్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కర్నూలులోని కిమ్స్ ఆసుపత్రికి చెందిన వైద్య నిపుణులచేత రోగులకు చికిత్సలు చేశారు. చికిత్సలు పొందిన రోగులకు ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెస్సార్ హయంలో వైద్య రంగం ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. మారు మూల కుగ్రామాలలో సైతం కూడా అత్యవసర సమయాలల్లో వైద్యం అందించేందుకు వైఎస్సార్ ప్రారంభించిన 108 సేవలను ఎప్పటికీ మరువలేమన్నారు. ఆ మహనీయుడు ఆదర్శాలనే నేడు ఇలాంటి వైద్య సేవలను దేశవ్యాప్తంగా అందిస్తున్నారన్నారు. అదే విధంగా ఆరోగ్యశ్రీ పథకం, రుణమాఫీ,ఇళ్ల నిర్మాణాలు నిర్మించి నేడు పేదల గుండెల్లో చెక్కు చెదరని చిర్మసరనీయుడుగా నిలిచాడన్నారు. నేడు ఆ మహనీయుడు అడుగుజాడల్లో తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కూడా పేద ప్రజల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలను వ్యయం చేస్తున్నారన్నారు. గత నాల్గున్నర ఏళ్ల కాలంలో జగనన్న అమలు పరుస్తున్న పథకాలకు ప్రజల నుంచి ఊహించిన రీతిలో ఆదరణలు లభిస్తున్నాయన్నారు. జగనన్న పథకాల వల్లే వచ్చే ఎన్నికల్లో కూడా మళ్లీ వైకాపా పార్టీనే అధికారం చేపట్టబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు ఈశ్వరరెడ్డి,కె.వి రమణారెడ్డి,పాపిరెడ్డి,అయ్యపురెడ్డి,గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి,దస్తగిరి,రంగన్న,ఎంపిటీసీ హనుమంతులు పాల్గొన్నారు.

## వాడవాడలా వైఎస్సార్ వర్ధంతి

**హొళగుంద,సెప్టెంబరు 2,ప్రభాతవార్త :** దివంగత మాజీ ముఖ్యమంత్రి మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతిని శనివారం మండలంలోని వైసిపి నాయకులు వాడవాడలా జరుపుకున్నారు. ఈ సందర్బంగా వైసిపి మండల కన్వినర్ షఫీవుల్లా,ఎంపిపి తనయుడు ఈసా,ఎంపిటిసి మల్లికార్జునలు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేదల పాలిట దైవంగా మారారన్నారు. ఆయన ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. అందుకే మరణించి 14ఏళ్లు అయినా ఇప్పటికీ కోట్ల మంది ప్రజల హృదయాల్లో చెరగని స్థానం సంపాదించుకున్నారన్నారు. రాజన్న రాజ్యాన్ని మన ప్రియతమ నేత జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చారని సంక్షేమ విప్లవాన్ని తెచ్చారని ప్రజలకు పథకాల ద్వార జరుగుతున్న మేలును వివరిద్దామని వారన్నారు. ఈ కార్యక్రమంలో రాము,వైస్ ఎంపిపి తనయుడు కెంచప్ప,సర్పంచ్ తనయుడు పంపాపతి,ఉపసర్పంచ్ భర్త దొడ్డబసప్ప,సోమిరెడ్డి,మల్లయ్య, షేక్షావలి,ఫజల్ రహిమాన్,రామకృష్ణ,రఫిక్, చికెన్ మాభాషా,నూరుల్లా,షఫీవుల్లా,నాసిర్ పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో :** కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కాంగ్రెస్ జిల్లా సహాయ కార్యదర్శి అమానుల్లా దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా అమానుల్లా మాట్లాడుతూ 108,ఆరోగ్యశ్రీ,ఫీజురీయింబర్స్‌మెంట్, రైతు రుణమాఫీ చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డిదేన్నారు. అలాగే ముస్లిం మైనార్టీలకు 4శాతం రిజర్వేషన్ చేసిన ఘనత రాజశేఖర్‌రెడ్డిదేనన్నారు. దేశానికి వెన్నముకలాంటి రైతులకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.6లక్షల వరకు రుణమాఫీ అవుతుందని,నిరుపేదలకు రూ.6వేలు ఆర్థిక సహాయం,ఫించన్ రూ.4వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఖలీల్,మౌలాసాబ్,షేక్షావలి పలువురు పాల్గొన్నారు.

## అభివృద్ధికి దిక్సూచి.. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి..

– జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ తుగ్గలి మోహన్‌రెడ్డి

**తుగ్గలి,సెప్టెంబరు 2,ప్రభాతవార్త :** అభివృద్ధికి దిక్సూచి..స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి..అని వైసిపి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ తుగ్గలి మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన తుగ్గలిలోని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి 14వ వర్ధంతి వేడుకలను వైసిపి కార్యకర్తలతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా వైసిపి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ తుగ్గలి మోహన్‌రెడ్డి,శేఖర్ రెడ్డిలు మాట్లాడుతూ అర్హతే ప్రమాణికంగా సంక్షేమ పథకాలను అందించిన మానవతామూర్తి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని కొనియాడారు. గతంలో జీవచ్ఛవంలా మారిన కాంగ్రెస్‌కు జీవం పోసిన రాజకీయవేత్త,మండుటెండ సహితం లెక్కచేయకుండ 1,475కి.మీలు పాదయాత్ర చేసిన ప్రజానేత అన్నారు. సిఎంగా ప్రమాణస్వీకారం చేసిన వేదికపైనే ఉచిత విద్యుత్ ఫైలుపై సంతకం చేసిన రైతు బాంధవుడన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి..వైఎస్సార్ ఈపేరు రాష్ట్ర ప్రజలకు ఒక భరోసా అన్నదాతలకు అండగా సంక్షేమానికి..అభివృద్ధికి చిరునామా అని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిగెట్ల విష్ణువర్థన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పురుషోత్తం,ఎర్రిస్వామి,శేషప్పతో పాటు మరింతమంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోసం అంతా మోసం..!

– అగ్రసేని రియల్టర్ అంతా మోసం

**కల్లూరు, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** దేవాలయ భూమిని అక్రమించి వెంచర్ రోడ్డు వేసిన అగ్రసేని రియల్టర్. బఫర్ జోన్‌ను పటి ంచుకోకుండా హంద్రీనదిలో నిర్మాణాలకు మాత్రమే పడగొట్టాలని కలెక్టరు అర్డర్,హంద్రీనదికి 50 మీటర్ల బఫర్‌జోన్ ఇలాంటి మోసగాళ్ళపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని రాయలసీమ యువజన విద్యార్థి సంఘాల డిమాండ్ చేశారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ కల్లూరు మండలంలోని విఠల్ నగర్‌లోని అగ్రసేని రియల్టర్ నిర్మాణాలు చేస్తున్న ఇళ్ళను సందర్శించారు. ఈసందర్భంగా వివి నాయుడు, కె రవికుమార్, రంగమునినాయుడులు మాట్లాడుతూ అగ్రసేని రియల్టర్ చేస్తున్న అక్రమాలలు తెలుసుకుంటే మైండ్‌బ్లాక్‌అవుతుందన్నారు. హంద్రీనదిలో నిర్మాణాలు అవి అక్రమ నిర్మాణాలు అని గతంలో మున్సిపల్ అధికారులు, ఫ్యాచీలు పెట్టి వెళ్లారు. నగర మేయర్ కూడ చూసుకొని వెళ్లడం జరిగింది. తరువాత మున్సిపల్ అధికారుల కానీ ప్రజాప్రతినిధులు కానీ ఆ వైపు తొంగచూడలేదు. అగ్రసేని రియల్టర్ ఆ ఫ్యాచీలు పూడ్చుకొని దర్జాగా పునర్నిర్మాణం చేసుకున్నారు. ప్రజాప్రతినిధులకు, అధికారులకు మూడు కోట్ల మేర అగ్రసేని రియల్టర్‌లు ముడుపులు ఇచ్చారని, ఇంకొందరికి ప్లాట్‌లు ఇచ్చారన్న సమాచారం అన్నారు. కల్లూరు రెవిన్యూలో 767/2లో కేవలం 45 సెంట్ల భూమి ఉంటే అదే భూమితో వెంచర్ మొత్తం 91 ఇండ్లకు, అదే సర్వేనంబరు వేసి ఇండ్లు రిజి స్ట్రేషన్ చేశారన్నారు. అంటే 45 సెంట్లతో 5 ఎకరాల వరకు రిజిస్ట్రేషన్ చేశారన్నారు. మేం రెండు సంవత ్సరాల నుండి పోరాడుతుంటే కేవలం హంద్రీనదిలో నిర్మాణాలు కూల్చుటకు మాత్రమే కలెక్టరు అర్డర్ ఇచ్చారన్నారు. హంద్రీనదికి 50 మీటర్ల బఫర్‌జోన్ ఉందన్నారు. తప్పుడు నిర్మాణాల గురించి, తప్పుడు రిజిస్ట్రేషన్ల గురించి పట్టించుకోవడం లేదన్నారు. దేవాలయభూమిని అక్రమించినందుకు వారు కంచే వేస్తే ఆ కంచెను చేదిపేసి తిరిగి రోడ్డు వేసుకున్నారన్నారు. అనుమతులు ఇచ్చిన మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నల్లప్ప, ఆశోక్‌లు పాల్గొన్నారు.

